# గ్రామ పంచాయతీ ముఖ్య విధులు
# పారిశుధ్ధ్య నిర్వహణ - ప్రజారోగ్యం
# నియంత్రణాధికారాలు

## ఎ.పి.పి.ఆర్ చట్టం 1994 నందలి సంబంధిత సెక్షన్స్


శ్రీ.వసుధర్
ఫ్యాకల్టీ సభ్యులు
విస్తరణ శిక్షణా కేంద్రం
బాపట్ల

" Cleanliness is next to Godliness"

# పారిశుద్ధ్య నిర్వహణ అంటే?

"The provision of facilities and
services for the safe disposal of
human urine and feces."-WHO

"వ్యాధులను అరికట్టడానికి, ఆరోగ్యాన్ని
పెంపొందించడానికి తీసుకునే ప్రజారోగ్య సంబంధమైన
చర్యల సముదాయం"

"స్వచ్ఛమైన నీటిని అందించడానికి
మరియు ఈగలు, దోమల వ్యాప్తిని నిరోధించి ప్రజలు
అంటు రోగాల బారిన పడకుండా తీసుకొనే ముందస్తు
చర్యలు"



మంచి నీటి సౌకర్యం

మల ముత్రాల నిర్వహణ

శరీర పరిశుభ్రత

పర్యావరణ పారిశుధ్యం

ఇంటి పరిశుభ్రత

చెత్త, పేడ నిర్వహణ

ఆహార శుభ్రత

మురికి నీటి నిర్వహణ

# పారిశుద్ధ్యం & వ్యక్తిగత పరిశుభ్రత గురించి గాంధీజీ ఏమి చెప్పారో తెలుసా?

- ‘Sanitation is more important than political independence’
- ‘A lavatory must be as clean as a drawing-room’
- Perfect sanitation makes an ‘ideal village’
- Sanitation for Ministers and Menials should be alike
- “I want clean India first and independence later.”
- “No one should spit or clean his/her nose on streets”

# ప్రజలకు ప్రభుత్వాలు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం అతి ముఖ్యమైన బాధ్యత




- స్వచ్ఛమైన నీరు మరియు పరిశుభ్ర వాతావరణ కలిగి ఉండడం మానవ హక్కుల క్రిందకి వస్తాయి.. “Right to sanitation”
- రాజ్యాంగం నందలి చాప్టర్ 3, ఆర్టికల్ 21,5 ప్రాథమిక హక్కు “Right to live with dignity”
- రాజ్యాంగం నందలి ఆర్టికల్ 243 (g)- స్థానిక ప్రభుత్వాల విధులు
- రాజ్యాంగం షెడ్యూల్ 11 లోని 29 అంశాలు
- ఎ.పి.పి.ఆర్ చట్టం 1994,సెక్షన్ 45-గ్రామ పంచాయతీ తప్పనిసరిగా నిర్వర్తించవలసిన విధులు

## పారిశుద్ధ్యం స్థానిక ప్రభుత్వాలు/గ్రామ పంచాయతీలు తప్పనిసరి గా నిర్వహించవలసిన విధి అని చట్టంలో ఎక్కడ చెప్పబడుతోంది?

### పారిశుద్ధ్యంకు సంబంధించిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 1994 నందలి సెక్షన్లు

1. వర్షపు నీరు, మురుగు నీరు పోవుటకు డ్రైనేజి కాలువల ఏర్పాటు,నిర్వహణ-

   సెక్షన్ 45(1) (iii)

2. వీధులను శుభ్రపరచుట,చెత్త కుప్పలను,అడవి మొక్కలను,నాగజముడును తొలగించుట అపరిశుభ్రమైన కుంటలను,గోతులను పూడ్చుట మరియు ఇతర పారిశుద్ధ్య పనులు – సెక్షన్ 45(1)(iv)

3. పబ్లిక్ టాయిలెట్స్ఏర్పాటు, నిర్వహణ -- సెక్షన్ 45(1)(v)

# ప్రజారోగ్యానికి , భద్రత కు సంబంధించిన ముఖ్యమైన సెక్షన్లు

1. దహన,ఖనన వాటికల ఏర్పాటు, నిర్వహణ మరియు క్లెయిమ్ చేయబడని మానవ లేక జంతు మృత కళేబరముల సంస్కారం – సెక్షన్ 45(1)(vi)
2. అంటు వ్యాధులు ప్రభలకుండా నివారణ చర్యలు చేపట్టుట – సెక్షన్ 45(1)(vii)
3. ఎరువు వనరుల సంరక్షణ,కంపోస్ట్ తయారీ-- సెక్షన్ 45(1)(ix)
4 .బందెల దొడ్ల స్థాపన,నిర్వహణ -- సెక్షన్ 45(1)(xi)
5 .సంతలు,ఉత్సవాలపై నియంత్రణ కలిగి ఉండడం -- సెక్షన్ 46 (xvi)
6.పబ్లిక్ కబేళాల ఏర్పాటు,నిర్వహణ –సెక్షన్ 46 (xx iv)

# ఏ స్థాయిలలో పారిశుద్ధ్య నిర్వహణ జరగాలి?

**వ్యక్తిగత, కుటుంబ, సముదాయ/ ఆవాస స్థాయిలో ప్రజల్లో చైతన్యాన్ని కలిగించాల్సిన బాధ్యత గ్రామపంచాయితీ పైన ఉంది.**

- వ్యక్తిగతస్థాయి (personal Hygiene)
- కుటుంబ స్థాయి
- సమాజ /గ్రామ స్థాయి

# వ్యక్తిగత స్థాయి-వ్యక్తిగత పరిశుభ్రత(Personal Hygien)

- హ్యాండ్ వాష్
- ప్రతిరోజు స్నానం చేయడం
- గోర్లు,వెంట్రుకల శుభ్రత
- పరిశుభ్ర మైన ఉతికిన బట్టలు ధరించడం
- శానిటరీ నాప్కిన్స్ వాడకం
- కరోన నుండి రక్షణ కొరకు  ఫేస్ మాస్క్ వాడకం
- కరోన నుండి రక్షణ కొరకు సామాజిక దూరం పాటించడం
- శ్వాస పరిశుభ్రత పాటించడం(దగ్గడం,తుమ్మడం)
- పరిశుభ్ర మైన తాజా ఆహారం ,నీరు తీసుకోవడం
- మరుగుదొడ్డి వాడకం మరియు నిర్వహణ
- ఘన,ద్రవ వ్యర్ధాలను  జాగ్రత్తగా డిస్పోస్ చేయడం
- బయట ఉమ్మడం చేయరాదు

# కుటుంబ స్థాయిలో

- వ్యక్తిగత మరుగుదొడ్డి ఏర్పాటు,నిర్వహణ(IHHL)
- మురుగు నీరు పారుదల/ఇంకుడు గుంతల ఏర్పాటు(సోక్ పిట్స్)
- కంపోస్ట్ గుంటల ఏర్పాటు (Compost pits)
- ఇంటి నుండి ఉత్పత్తి అయ్యే ఘన వ్యర్థాల డిస్పోసల్
- పశువుల పాకల ఏర్పాటు
- దోమల నివారణ ఏర్పాట్లు

# సమాజ/గ్రామ స్థాయి

- ఘన వ్యర్థాల నిర్వహణ
- ద్రవ వ్యర్థాల నిర్వహణ
- బహిరంగ మల విసర్జన నిర్మూలన
- దహన,ఖనన వాటికల ఏర్పాటు, నిర్వహణ
- మార్కెట్స్/సంతలు/గ్రామ వేడుకలు వంటి సందర్భాలలో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు
- అంటువ్యాధులు,విపత్తులు సంభవించినపుడు ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు

# గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్యం ను ప్రభావితం చేసే అంశాలు

బహిరంగ మల విసర్జన - మానవ మల మూత్రాలు అత్యంత ప్రమాదకరం

మురుగు నీరు పారుదల వ్యవస్థ సరిగా లేక పోవడం- ఇంట్లో మురుగునీరు, రోడ్ల పైకి వదలడం

ఇళ్ళలో, సంస్థలలో,మార్కెట్ల లో ఉత్పత్తి అయిన చెత్త,చెదారం రోడ్ల మీద ఎక్కడ పడితే అక్కడ వేయడం,కాల్చడం

నిలిచిన వర్షపు నీరు ,మురుగు నీటి పై దోమలు గుడ్లు పెట్టడం

పేడ దిబ్బలు ఎక్కడ పడితే అక్కడ వేయడం

వాడకంలో లేని బావులు,అపరిశుభ్రంగా ఉన్న కుంటలు,మడుగులు దోమల ఆవాసాలుగా మారడం

బహిరంగ ప్రదేశాలలో పిచ్చి మొక్కలు,తుప్పలు

పశుపక్ష్యాదుల కళేబరములు బహిరంగంగా కుళ్లడం

పశువులను రోడ్ల పైనే కట్టేయడం,వదలడం

త్రాగునీటి వనరుల చుట్టూ మురుగునీరు చేరడం

ప్రజలు బహిరంగంగా ఉమ్మి వేయడం

రోడ్ల కిరువైపులా విచ్చలవిడిగా భవన,ఇంధన వ్యర్థాలను నిల్వ చేయడం.పారిశ్రామిక,జీవ సంబంధ,అణుధార్మిక వ్యర్థాలు

# పారిశుద్ధ్యంకు,ఆరోగ్యానికి,పేదరికానికి ఉన్న సంబంధం ఏమిటి?



| వ్యాధులు | కారణం |
| --- | --- |
| 1. మలేరియా | 1. దోమలు |
| 2. డెంగి | 2. దోమలు |
| 3. టైఫాయిడ్ | 3. కలుషిత నీరు |
| 4. డయేరియా | 4. కలుషిత నీరు |
| 5. చికెన్ గునియా | 5. దోమలు |
| 6. మెదడు వాపు | 6. దోమలు |
| 7. పోలియో | 7. కలుషిత నీరు |
| 8. జలుబు, దగ్గు, జ్వరము | 8. కలుషిత నీరు, గాలి |
| 9. కామెర్లు | 9. కలుషిత నీరు |
| 10. కోవిడ్-19 | 10. ఉమ్మి-droplets |
| 11. హుక్ వార్మ్ ఇన్ఫెక్షన్ | 11. మట్టి |





# పారిశుద్ధ్యం-అనారోగ్యం- పేదరికం-మానవ వనరుల అభివృద్ధికి సంబంధం

1. పారిశుధ్య లోపం
2. వ్యాధులు, అనారోగ్యం
3. ఆదాయం తగ్గిపోడం
4. హాస్పిటల్ వైద్య ఖర్చులు పెరగడం
5. పిల్లలకు సరైన తిండి, విద్య సదుపాయాలు ఇవ్వ లేక పోవడం
6. అప్పులు, పేదరికం



# పారిశుద్ధ్య లోపంవల్ల కలిగే సామాజిక, ఆర్థిక పర్యవసానాలు

1. అనారోగ్యం బారిన పడటంవల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురికావడంతో అప్పుల ఊబిలో కూరుకుపోవడం
2. ఎయిడ్స్,క్షయ, కాన్సర్ రోగాలవల్ల మరనిస్తున్నవారి సంఖ్యకంటే పారిశుధ్యం, కలుషిత నీటివల్ల డయేరియా వంటి రోగాల బారినపడి మరణిస్తున్నవారి సంఖ్య ఎక్కువగా ఉండటం.
3. పారిశుధ్య లోపం వల్ల 5 సంవత్సరాల లోపు పిల్లల ఆరోగ్యంపైనా, వారి ఎదుగుదలపైన తీవ్ర ప్రభావం చూపడం.
4. అనారోగ్యాలేకాక మహిళల ఆత్మ గౌరవానికి భంగకలగడం.
5. ఆత్మన్యూనతకు లోనై బడిలో మరుగు దొడ్లు ఇతర సౌకర్యాలులేకపోవడంతో చాలామంది బాలికలు డ్రాప్ అవుట్ అయిపోవడం.
6. అనారోగ్యంవల్ల ఎన్నో పనిదినాలు కోల్పోవడం వల్ల ఆహార భద్రతకు గురికావడం.
7. బహిరంగ మలవిసర్జనకు నిర్జన ప్రదేశాలకు వెళ్ల మహిళలు, పిల్లలపై దౌర్జన్యాలు, అత్యాచారాలు పెరిగిపోవడం.
8. ముళ్ళపొదలు చెత్తాచెదారం ఎక్కువగా ఉండటం వల్ల పాము కాటుకు గురికావడం.
9. మానసిక వ్యాధులకు కూడా కారణ మగుచున్నది.

# పారిశుద్ధ్యం-ప్రజారోగ్యానికి సంబంధించి గ్రామ పంచాయతీకి గల కొన్ని చట్టపరమైన నియంత్రణాధికారములు(సెక్షన్ 80 నుండి 125 వరకు)

సెక్షన్ 92 : లైసెన్స్ లు లేని పందులు,కుక్కలను నిరోధించు అధికారం

సెక్షన్ 93 : పబ్లిక్ రోడ్లపైకి మురుగు నీరు ప్రవహింప చేయకుండా నిరోధించే అధికారం

.

సెక్షన్ 94 :గ్రామ పంచాయతీలోని ఏదేని ప్రాంతం యొక్క పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగు పరచుట అవసరమని తోచినచో కార్యనిర్వాహక అధికారి (P.S) లిఖిత పూర్వక నోటిస్ ద్వారా ఆ ప్రాంతం లోని ఏదేని ఇండ్ల లేక భూమి సొంతదారును లేక ఆక్రమణ దారును వాటిని తొలగించ వలసినదిగాను,శుభ్రం చేయవలసినది. గాను, లేక మార్పు చేయవలసినది గాను నిర్దిష్టమైన గడువు ఇచ్చి కోరవచ్చును.

సెక్షన్ 100 : మురికి కాలువ,జలదారు మొదలైన వాటిపై అనుమతి లేకుండా భవనములు నిర్మించుట పై నిషేధం

సెక్షన్ 105 : ప్రైవేట్ మార్కెట్స్ కు మంజూరు చేసిన లైసెన్స్ లను ప్రజా పారిశుద్ధ్యానికి భంగం కలిగించినచో రద్దు చేసే అధికారం.

సెక్షన్ 117 : కబేళాలకు ప్రత్యేకంగా స్థలాన్ని ఏర్పాటు చేయడం.

సెక్షన్ 118 : జంతు వధ పై నియంత్రణ,లైసెన్స్ లు ఇచ్చేఅధికారం.

# చట్టం ఉల్లంఘున-అపరాధములు

- సెక్షన్ 131- గ్రామపంచాయతీ నియమ నిబంధనలు అతిక్రమించిన యెడల సదరు సమస్యను నోటిసుఇవ్వడం ద్వారాపరిష్కరించే అధికారము
- సెక్షన్ 139 – నియంత్రనాదికారములు ఉపయోగించు నపుడు గ్రామ పంచాయతీ సిబ్బందికి రక్షణగా ఉండుటకు పోలీస్ సహాయం కోరు అధికారం
- సెక్షన్ 271,అనెగ్జర్ 3 - చట్టం ఉల్లంఘించిన యెడల గ్రామ పంచాయతీ విధించదగు అపరాధములు
- సెక్షన్ 271,అనెగ్జర్ 4 -అపరాధములు ఉల్లంఘున కొనసాగినచో జరిమానా విధించు అధికారము

# ANM & Engineering Assistant ,గ్రామ వాలంటీర్ల తో సమన్వయం

- పంచాయతీ కార్యదర్శి ముందస్తు నివారణచర్యల నిమిత్తము గ్రామంలో మురుగు నీరు నిలువ లేకుండా Engineering Assistant సహాయంతో చర్యలు తీసుకోవాలి. డ్రైనేజీ ఏర్పాటు ,ప్రతి ఇంటికీ సోక్ పిట్లు ఉండు నట్లు చూడాలి.క్రమం తప్పక త్రాగునీటి ట్యాంక్ లను శుభ్ర పరచడం, క్లోరినేషన్ చేయడం చేయాలి .SWPC నిర్వహణ పనులు ఎప్పటికప్పుడు చేసుకోవాలి.

- ప్రజలందరూ వారు ఉత్పత్తి చేసే చెత్తను SWPC కి అందించునట్లు గ్రామ వాలంటీర్ల సహకారం తీసుకోవాలి.
- సీజనల్ వ్యాధుల ముందస్తు నివారణ చర్యలలో భాగంగాANM,ఆశా కార్యకర్తలు,వాలంటీర్ల తో కలిసిఇంటింటి సర్వే చేపట్టడం, పారిశుద్ధ్య మరియు వ్యక్తిగత పరిశుభ్రత స్థాయిని అంచనా వేయడం, ప్రజలకు పారిశుద్ధ్యనిర్వహణ, ఆరోగ్య పరమైన విషయాలపై అవగాహన చేపట్టవలెను. IEC కార్యక్రమాలైన ర్యాలీలు,పాంప్లేట్స్,వాల్ బోర్డ్స్ మొదలగునవి చేయవలెను.అక్టోబర్ 15 న అంతర్జాతీయ చేతులు శుభ్రం చేసుకొనే దినమును నిర్వహించ వలెను.
- NRHM నిధులతో బ్లీచింగ్ వంటి క్రిమి సంహారక మందులను కొనుగోలు చేసి ఉపయోగించాలి
- అంటువ్యాధులు ప్రబలినప్పుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కి తెలియజేసి ANM తో సమన్వయము చేసుకొని వ్యాధులకు చికిత్సను అందించవలెను
- కరోన కొరకు చేస్తున్న సర్వేలలో ,కేసుల గుర్తింపు,కాంటాక్ట్ ట్రేసింగ్, చికిత్స, మృత దేహాల ఖననం/ దహనం మొదలగు వాటిలో వైద్య సిబ్బందితో సహకరించవలెను
- ఇంటి ఆవరణ యందు, వదిలేసిన వస్తువులలో వర్షపు నీరు,నిలువ లేకుండా జాగ్రత్త వహించుటకు, దోమ తెరలను వాడుటపై SHG గ్రూపులకు అవగాహన కల్పించాలి.
- వారానికి ఒక సారి డ్రై డే పాటించునట్లు చూడవలెను.

# సక్రమ పారిశుద్ధ్యానికి పరిష్కార మార్గాలు

1. మురుగు కాలువుల సక్రమమగా నిర్మించడం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టడం
2. ఇంకుడు గుంటలను ఏర్పాటు చేసుకోనేవిధంగా అవగాహన కల్పించడం
3. చెత్త సేకరణకు ఆటో రిక్షాలు ఏర్పాటు చెయ్యడం, తరచు వీధులను శుభ్రం చేయడం
4. పారిశుద్ధ్య విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించడం
5. వ్యక్తిగత మరుగుదొడ్లు కట్టుకునే విధంగా ప్రోత్సహించడమేగాక, కట్టినవాటిని ఉపయోగించుకొనే విధంగా చేయడం
6. బహిరంగ ప్రదేశాల్లో పిచ్చి మొక్కలను తొలగించడం
7. తరచూ మలేతియాస్ /సోడియం హైపో క్లోరైట్ స్ప్రయింగ్, ఫాగింగ్, బ్లీచింగ్ చేయించడం,గంబూసియా చేపలు వదలడం, మురుగు గుంతల యందు వేస్ట్ ఆయిల్ బాల్స్ వేయడం వంటి వాటిని చేపట్టడం
8. ఊబరైజేశస్ ద్వారా రైతులను ఒప్పించి పేడను సేకరించి వర్మి కంపోస్ట్ తయారు చేయించడం
9. పశు పక్షాదుల సంస్కార వాటికను ఏర్పాటు చేయడం
10. దహన, ఖనన వాటికల ఏర్పాటు చేయడం
11. ఇంధన, భవన వ్యర్ధాలు నిలవ చేయడానికి తప్పనిసరిగా నోటిఫైడ్ కలెక్షన్ యార్డుని ఏర్పాటు చేయుట

# పారిశుద్ధ్య నిర్వహణ చర్యలు

**Fogging**




**Disinfectant Spraying**



# పారిశుద్ధ్య నిర్వహణ చర్యలు

**Garbage collection**




**Drainage cleaning**



# పారిశుధ్ధ్య నిర్వహణ చర్యలు

**Waste Oil balls dropping**



**Operation zero waste**



# పారిశుద్ధ్య నిర్వహణ చర్యలు

**Applying Bleaching powder**



**Cleaning and Chlorination**



# Sanitation behavior change activities-CLTS



PRA -Triggering

# ప్రజా భాగస్వామ్యం-గ్రామ ఆరోగ్య మరియు పారిశుద్ధ్య కమిటీ

- సర్పంచ్ అధ్యక్షత

సభ్యులు

- 50% మహిళలు
- తప్పనిసరిగా అన్ని ఆవాసాల నుండి SC/ST/BC ల భాగస్వామ్యం
- మహిళా స్వయం సహాయక సంఘాలు,వార్డ్ సభ్యులు,NGO ల భాగస్వామ్యం
- ANM,PS,ఆశా ముఖ్య పాత్ర

# గ్రామ నీరు మరియు  పారిశుద్ధ్య కమిటీ విధులు

1. గ్రామ సందర్శన చేయడంద్వారా వాస్తవ పరిస్థితులను అవగతం చేసుకొని గ్రామస్తులను చైతన్యపరచడం.ఇంటింటి సర్వే చేపట్టడం, పారిశుధ్య పరిస్థితి మరియు వ్యక్తిగత పరిశుభ్రత స్థాయిని అంచనా వేయడం
2. వ్యక్తిగత, సామూహిక మరుగుదొడ్లు ఎన్ని అవసరమో గుర్తించడం గ్రామసభ అనుమతితో మంజూరుకు పంపించడం
3. ప్రతి ఇంటిలో చెత్తను వేరుచేసే విధంగా చేయడం, దానిని సేకరించి సంపద తయారీ కేంద్రానికి తరలింపుకు చర్యలు తీసుకోవడం
4. బోరు బావులు, చేతిపంపులు, పబ్లిక్ కుళాయిల చుట్టూ పరిశుభ్రంగా ఉండేటట్టు చూడటం, అవసరమైనచోట ప్లాట్ ఫార్మ్స్ నిర్మించేటట్టు చేయడం
5. మురుగు కాలవల నిర్మాణం, నిర్వహణ సక్రమంగా జరిగేటట్టు చేయడం.
6. భూగర్భ డ్రైనేజి నిర్మాణం జరిగేటట్టు చర్యలు తీసుకోవడం,ఇంటింటికి సోక్  పిట్లు ఏర్పాటు చేసుకునే విధంగా చూడటం
7. దోమల నిర్మూలనకు కృషి చేయడం

# పారిశుద్ధ్య నిర్వహణకై గ్రామ పంచాయతీకి అందుబాటులో ఉన్న నిధులు(Sanitation Investment)

1. గ్రామ పంచాయతీ సాధారణ నిధులు-15%
2. కేంద్ర ఆర్థిక సంఘం నిధులు
3. స్వచ్ఛభారత్/ఆంధ్ర నిధులు
4. ఉపాధిహామీ నిధులు
5. జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు
6. మండల/జిల్లా పరిషత్ సాధారణ నిధులు

# Assignment

1. గ్రామ పంచాయతీ వీధులలోనికి మురికి నీటిని ప్రవహింపచేస్తున్న ఒక మొండి ఇంటి యజమాని పై పంచాయతీ కార్యదర్శిగా మీరు ఏ చర్యలు తీసు కుంటారు.ఎలా నిరోధిస్తారు?
2. మీ గ్రామ పంచాయతీ చూడచక్కని,శుభ్రమైన ఆరోగ్య కరమైన గ్రామంగా ఉండటానికి మీరు పాటించే 5 ముఖ్యమైన చర్యలేమిటి?
3. క్విజ్ – 15 Marks

# ధన్యవాధములు

Be the Change you want to see in the world

– M.K. Gandhi



Swadesiya.com
Made in India!